**20వ అధ్యాయం**

# ٢٠ ـ بَابٌ فِي الدَّلَالَةِ عَلَى خَيْرٍ وَالدُّعَاءِ إِلَى هُدىً أَوْ ضَلَالَةٍ

# ప్రజల్ని మంచి వైపుకు నడిపించడం, సన్మార్గం లేక మార్గభ్రష్టతల వైపుకు పిలవడం గురించి

قال تعالى: ﴿وَادْعُ إِلَىٰ رَبِّكَ﴾ [القصص: ٨٧]، وقالَ تعالى: ﴿ادْعُ إِلَىٰ سَبِيلِ رَبِّكَ بِالْحِكْمَةِ وَالْمَوْعِظَةِ الْحَسَنَةِ﴾ [النحل: ١٢٥]، وقال تعالى: ﴿وَتَعَاوَنُوا عَلَى الْبِرِّ وَالتَّقْوَىٰ﴾ [المائدة: ٢]، وقال تعالى: ﴿وَلْتَكُن مِّنكُمْ أُمَّةٌ يَدْعُونَ إِلَى الْخَيْرِ﴾ [آل عمران: ١٠٤].

దివ్య ఖుర్ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు : "నీ ప్రభువు వైపుకు ఆహ్వానించు."

(అల్ ఖసస్ : 87)

మరోచోట ఆయన సెలవిచ్చాడు : "ప్రవక్తా! (ప్రజల్ని) వివేకంతో, చక్కని హితబోధతో నీ ప్రభువు మార్గం వైపుకు ఆహ్వానించు."

(అన్ నహ్ల్ : 125)

ఇంకొకచోట ఆయన ఇలా అన్నాడు : "మంచికి, దైవభక్తికి సంబంధించిన పనులలో అందరితోనూ సహకరించండి."

(అల్ మాయిద : 2)

ఆయన ఇంకా ఇలా అన్నాడు : "మీలో మంచి వైపుకు పిలిచేవారు కొందరు తప్పకుండా ఉండాలి." (ఆలి ఇమ్రాన్ : 104)

١٧٥ ـ وعن أَبي مسعودٍ عُقْبَةَ بْنِ عَمْرو الأَنصَارِيِّ البَدْرِيِّ رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «مَنْ دَلَّ عَلَى خَيْرٍ فَلَهُ مِثْلُ أَجْرِ فَاعِلِهِ» رواه مسلم.

175. హజ్రత్ అబూ మస్‌వూద్ ఉఖ్‌బా బిన్ అమ్ర్ అన్సారీ, బద్రి (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు : "మంచి వైపుకు దారి చూపించిన వ్యక్తికి, దానిని నిర్వర్తించిన వ్యక్తికి సమానంగా పుణ్యం లభిస్తుంది."

*(ముస్లిం)*

*(సహీహ్ ముస్లింలోని 'నాయకత్వ' ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చి ప్రయాణానికి ఒక వాహనం ఇవ్వమని అడిగాడు. అందుకు ఆయన తన దగ్గర ఎలాంటి వాహనమూ లేదన్నారు. అప్పుడు అక్కడున్న వారిలో ఒకతను కల్పించుకొని నేను మీకు ఒకాయన్ని చూపెడతాను, ఆయన ఈ వ్యక్తికోసం వాహనాన్ని సమకూర్చగలడన్నాడు. ఆ సందర్భంగానే దైవప్రవక్త (సల్లం) మంచి వైపుకు దారి చూపించిన వ్యక్తికి - దానిని నిర్వర్తించిన వ్యక్తికి సమానంగా పుణ్యం లభిస్తుందని చెప్పారు. ఈ హదీసు మంచి వైపుకు దారి చూపించే కార్యంపై పురికొల్పుతోంది. ప్రజల్ని మేలైన బాటలో నడిపించడం కూడా పుణ్యప్రదమైనదని చెబుతోంది.

١٧٦ - وعن أبي هريرة رضي الله عنه، أن رسولَ الله ﷺ قال: «مَنْ دَعَا إلَى هُدًى كَانَ لَهُ مِنَ الأجرِ مِثْلُ أُجُورِ مَنْ تَبِعَهُ لا يَنْقُصُ ذلِكَ مِنْ أُجُورِهِمْ شَيْئاً، وَمَنْ دَعَا إلَى ضَلالَةٍ كَانَ عَلَيْهِ مِنَ الإثْمِ مِثْلُ آثَامِ مَنْ تَبِعَهُ لا يَنْقُصُ ذلِكَ مِنْ آثَامِهِمْ شَيْئاً» رواه مسلم.

176. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : (ప్రజల్ని) సన్మార్గం వైపుకు పిలిచిన వ్యక్తికి, అతన్ని అనుసరించిన వారందరికీ లభించినంత పుణ్యం లభిస్తుంది. అయితే ఇది వారి పుణ్యంలో మాత్రం ఎలాంటి లోటు రానివ్వదు. (దీనికి విరుద్ధంగా ప్రజల్ని) మార్గభ్రష్టత వైపుకు పిలిచిన వ్యక్తిపై, అతన్ని అనుసరించిన వారందరి పాపం మోపబడుతుంది. దీనివల్ల అతన్ని అనుసరించినవారి పాపాల్లో మాత్రం ఎలాంటి తగ్గింపు ఉండదు. *(ముస్లిం)*

*(సహీహ్ ముస్లింలోని విద్యా ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

పిలవడం, అహ్వానించడమంటే తన వాక్కర్మల చేత ఇతరుల్ని మంచి లేక చెడు కార్యాల వైపుకు ప్రోత్సహించడమని అర్థం. ఈ హదీసు ద్వారా మంచి లేక చెడు కార్యాలకు ప్రేరణగా నిలిచేవాడు పరలోకంలో దేవుని వద్ద పుణ్యాన్ని పొందుతాడు లేదా శిక్షించబడతాడని అవగత మవుతోంది. అంతేకాదు, మంచి పనుల్ని చేయమని ప్రజలను ప్రోత్సహిస్తే దానిపై ఎన్నో రెట్ల ప్రతిఫలం లభిస్తుంది. ఇందుకు విరుద్ధంగా చెడుపనులకై పురికొల్పితే అందరి పాపాలకూ అతణ్ణే బాధ్యుడిగా నిలబెట్టడం జరుగుతుంది.

١٧٧ - وعن أَبي العباسِ سَهْلِ بنِ سعدٍ السَّاعِدِيِّ رضي الله عنه، أَنَّ رسولَ الله ﷺ قال يَوْمَ خَيْبَرَ: «لأُعْطِيَنَّ الرَّايَةَ غَداً رَجُلاً يَفْتَحُ اللهُ عَلَى يَدَيْهِ، يُحِبُّ اللهَ وَرَسُولَهُ، وَيُحِبُّهُ اللهُ وَرَسُولُهُ»، فَبَاتَ النَّاسُ يَدُوكُونَ لَيْلَتَهُمْ أَيُّهُمْ يُعْطَاهَا. فَلَمَّا أَصْبَحَ النَّاسُ غَدَوْا عَلَى رسولِ الله ﷺ كُلُّهُمْ يَرْجُو أَنْ يُعْطَاهَا، فقال: «أَيْنَ عَلِيُّ بن أَبي طالب؟»، فَقِيلَ: يارسولَ الله! هُوَ يَشْتَكي عَيْنَيْه، قال: «فَأَرْسِلُوا إِلَيْهِ»، فَأُتِيَ بِهِ، فَبَصَقَ رسولُ الله ﷺ في عَيْنَيْهِ، ودَعَا لَهُ، فَبَرَأَ حَتَّى كَأَنْ لَمْ يَكُنْ بِهِ وَجَعٌ، فَأَعْطَاهُ الرَّايَةَ. فقال عَلِيٌّ رضي الله عنه: يارسولَ الله! أُقَاتِلُهُمْ حَتَّى يَكُونُوا مِثْلَنَا؟ فَقَالَ: «انْفُذْ عَلَى رِسْلِكَ حَتَّى تَنْزِلَ

177. హ(జత్ అబుల్ అబ్బాస్ సహ్ల్ బిన్ సాద్ సాయిదీ (రజి) కథనం : ఖైబర్ యుద్ధం జరిగిననాడు దైవప్రవక్త (స) ఇలా అంటుండగా నేను విన్నాను - "రేపు నేను (యుద్ధ) పతాకం ఎలాంటి వ్యక్తికి ఇస్తానంటే, దేవుడు అతని చేతుల మీదుగా విజయం చేకూరుస్తాడు. అతను దేవుణ్ణి, ఆయన ప్రవక్తను అభిమానించేవాడై ఉంటాడు. దేవుడూ, దైవప్రవక్త కూడా అతణ్ణి ప్రేమిస్తున్నారు" అని అన్నారు. ప్రజలు రేపు తమలో ఏ అదృష్టవంతుడికి పతాకం ఇవ్వబడుతుందోనన్న ఆలోచనతోనే రాత్రంతా గడిపారు. తెల్లవారిన తరువాత వాళ్ళంతా దైవప్రవక్త (సల్లం) సన్నిధికి వచ్చారు. వారిలో ప్రతి ఒక్కడూ యుద్ధపతాకం తనకే ఇస్తారన్న ఆశతో ఉన్నాడు. అప్పుడు దైవప్రవక్త (సల్లం) "అలీ బిన్ అబూ తాలిబ్ ఏడి?" అని అడిగారు. ఆయన కళ్ళల్లో నలతగా ఉందని ఆయనకు ఎవరో చెప్పారు. అతన్ని పిలుచుకురమ్మని దైవప్రవక్త (స) ఆదేశించారు. ఆయన ఆదేశానుసారం హ(జత్ అలీ (రజి)ని పిలిపించటం జరిగింది. దైవప్రవక్త (స) హ(జత్ అలీ కళ్ళకు తన లాలాజలం పూసి ఆయన కోసం ప్రార్థించారు. దాంతో అలీ (రజి) తనకసలు బాధే లేనట్లు పూర్తిగా ఉపశమనం పొందారు.

بِسَاحَتِهِمْ، ثُمَّ ادْعُهُمْ إلى الإِسْلام، وأخْبِرْهُمْ بِمَا يَجِبُ عَلَيْهِمْ مِنْ حَقِّ اللهِ تَعَالَى فِيهِ، فَوَاللهِ لأَنْ يَهْدِيَ اللهُ بِكَ رَجُلاً وَاحِداً خَيْرٌ لَكَ مِنْ حُمْرِ النَّعَمِ» متفقٌ عليه. قوله «يَدُوكُونَ»: أَيْ يَخُوضُونَ وَيَتَحَدَّثُونَ، قَوْلُهُ: «رِسْلِكَ» بكسر الراءِ وَبِفَتْحِهَا لُغَتَانِ، والْكَسْرُ أَفْصَحُ.

ఆ తరువాత దైవప్రవక్త (సల్లం) యుద్ధ పతాకం ఆయనకే ఇచ్చారు. అప్పుడు హజ్రత్ అలీ (రజి) "వాళ్ళు కూడా మనలాగా (ముస్లింలుగా) మారేదాకా వారితో మనం యుద్ధం చేయాలా?" అని అడిగారు. దానికి ఆయన "నీవు నిదానంగా, నిమ్మళంగా వెళ్ళి వారి స్థావరానికి సమీపంలో దిగు. తరువాత (ముందుగా) వారిని ఇస్లాం వైపుకు ఆహ్వానించు. వారు విధిగా నిర్వర్తించవలసిన దేవుని హక్కులు (బాధ్యతలు) ఏమిటో వారికి తెలియజేయి. దైవసాక్షి! నీ ద్వారా దేవుడు ఏ ఒక్కడికి సన్మార్గాన్ని ప్రసాదించినా అది నీ పాలిట ఎరుపు ఒంటెలకన్నా ఎంతో మేలైనది" అని సమాధానమిచ్చారు. (బుఖారీ - ముస్లిం)

'యదూకూన' అనే పదానికి దీర్ఘంగా ఆలోచించడం, చర్చించడం అనే అర్థాలున్నాయి. 'రిస్లిక్' - దీనిని రస్లిక్ అని కూడా చదువవచ్చు - అయితే 'రిస్లిక్' అన్న పదమే అచ్చమైనది.

*(సహీహ్ బుఖారీలోని ప్రవక్త మహిమోన్నతల ప్రకరణంలోనూ, జిహాద్ ప్రకరణంలోనూ ఇంకా తదితర ప్రకరణాల్లోనూ, సహీహ్ ముస్లింలోని ప్రవక్త సహచరుల మహిమోన్నతల ప్రకరణంలోనూ ఈ హదీసు ప్రస్తావనకు వచ్చింది.)*

## ముఖ్యాంశాలు

ఈ హదీసులో హజ్రత్ అలీ (రజి) గారి ఘనతా విశిష్ఠతలు, దైవప్రవక్త మహిమలు పొందుపరచబడ్డాయి. దైవమార్గంలో పోరాటం చేసేందుకు అనుసరించాల్సిన నియమావళి కూడా ఇందులో వివరించబడింది. ధర్మ విరోధులను ముందుగా ఇస్లాం వైపుకు ఆహ్వానించాలనీ, వారు దాన్ని త్రుణీకరిస్తే అప్పుడు వారితో పోరాడాలని ఈ హదీసు ద్వారా అవగతమవుతోంది.

ఈ పోరాటంలోగాని లేక పోరాటానికి ముందు ధర్మం వైపుకు ఆహ్వానించడం వల్లగాని ఏ కొందరికైనా ఇస్లాం స్వీకార భాగ్యం లభిస్తే, ఇకముందు వారు చేసే మంచి పనులపై ఆ పోరాటంలో పాల్గొన్న యోధులకు కూడా పుణ్యం లభిస్తూ ఉంటుంది.

١٧٨ ـ وعن أنس رضي الله عنه، أَنَّ فَتًى مِنْ أَسْلَمَ قال: يا رَسُولَ اللهِ! إنِّي أُرِيد الْغَزْوَ ولَيْس مَعِي مَا أتجهَّزُ بِهِ؟ قَالَ: «ائْتِ فُلاناً فإنهُ قَدْ كانَ تَجَهَّزَ فَمَرِضَ» فَأَتَاهُ فقال: إنَّ رسولَ الله ﷺ يُقْرِئُكَ السَّلامَ ويَقُولُ: أَعْطِنِي الَّذي تجهَّزْتَ بِهِ، فقال: يَافُلانَةُ! أَعْطِيهِ الَّذي تجهزتُ بِهِ، ولا تحْبِسِي مِنْه شَيْئاً، فَواللهِ لا تحْبِسِين مِنْه شَيْئاً فَيُبَارَكَ لَكِ فِيهِ. رواه مسلم.

178. హజ్రత్ అనస్ (రజి) కథనం : అస్లం తెగకు చెందిన ఒక యువకుడు (దైవ ప్రవక్త (స) సన్నిధికి వచ్చి) "దైవప్రవక్తా! నేను దైవమార్గంలో యుద్ధం చేయాలనుకుంటున్నాను. కాని యుద్ధ సన్నాహాలు చేసుకోవడానికి నా దగ్గర సామాను ఏమీ లేదు" అని విన్నవించుకున్నాడు. దానికి ఆయన "ఫలానా వ్యక్తి దగ్గరికి వెళ్ళు. అతను యుద్ధ సన్నాహాలు చేసుకున్నాడు కాని (అకస్మాత్తుగా) జబ్బుపడ్డాడు. (నువ్వెళ్ళి అతని దగ్గరినుంచి యుద్ధ సామగ్రి తీసుకో)" అని అన్నారు. ఆ యువకుడు ఆయన చెప్పిన వ్యక్తి వద్దకు వెళ్ళి, "దైవప్రవక్త (స) మీకు సలాం చెప్పారు. మీరు యుద్ధం నిమిత్తం సమకూర్చుకున్న సామగ్రిని నాకివ్వమంటున్నారు" అని అన్నాడు. అది విని ఆ వ్యక్తి (తన భార్యతో) "ఏమేయ్! నేను యుద్ధం కోసం సమకూర్చుకున్న సామాను తెచ్చి ఇతనికివ్వు. అందులో ఏమీ మిగల్చమాకు. దైవసాక్షి! నీవు ఏమీ (దాచి) పెట్టుకోకుండా ఇస్తే అందులో నీకు శుభం కలుగుతుంది" అని అన్నాడు.

(ముస్లిం)

*(సహీహ్ ముస్లింలోని నాయకత్వ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

1. ఈ హదీసు ద్వారా బోధపడే మొదటి విషయం ఏమిటంటే మనిషి ఏదైనా సత్కార్యం చేయాలన్న ఉద్దేశ్యంతో అన్ని ఏర్పాట్లూ చేసుకున్న తరువాత అకస్మాత్తుగా అనారోగ్యం పాలవడం వల్లనో లేక మరే ఇతర కారణం వల్లనో తాను తలపెట్టిన కార్యాన్ని పూర్తిచేయలేకపోయినా తన దగ్గరున్న సామగ్రిని ఆ పని చేయాలనుకుంటున్నవారికి ఇస్తే దానిపై తనకు కూడా సమానంగా పుణ్యం లభిస్తుంది.
2. ధనాన్ని దైవమార్గంలో ఖర్చుచేయకుండా దాచి ఉంచితే అందులో శుభం లేకుండా పోతుంది. పైగా అది దైవాగ్రహానికి కారణభూతమవుతుంది.